# ఉన్నత లక్ష్యాలను సాధించాలి

- కలెక్టర్ చదలవాడ నాగరాణి




4

విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను అందజేస్తున్న కలెక్టర్ చదలవాడ నాగరాణి


ఆంధ్రప్రభ

పశ్చిమ గోదావరి | ఏలూరు

శనివారం | 13 జూన్ 2026 | 12 పేజీలు


• రెండేళ్ల నమ్మకం..

## అభివృద్ధి, సంక్షేమం



4

- జిల్లా స్థాయి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
- శాఖలు వారీగా అభివృద్ధి, సంక్షేమ విజయ గాథల నివేదికలు
- ప్రతి పథకానికి ఏడు మంది లబ్ధిదారులను ఎంపిక
- 16న ఇండోర్ స్టేడియంలో హాజరు అయ్యే ప్రజలకు సౌకర్యాలు
- జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి

(ఏలూరుబ్యూరో, ఆంధ్రప్రభ) :
జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో శుక్రవారం "రెండేళ్ల నమ్మకం – అభివృద్ధి, సంక్షేమం"జిల్లా స్థాయి కార్యక్రమం విజయవంతంపై" జిల్లా అధికారులతో జిల్లా కలెక్టరు కె. వెట్రి సెల్వి అధ్యక్షతన సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా జాయింటు కలెక్టరు యం. జె. అభిషేక్ గౌడ పాల్గొన్నారు."రెండేళ్ల నమ్మకం – అభివృద్ధి, సంక్షేమం" జిల్లా స్థాయి కార్యక్రమంపై శాఖలు వారీగా సమీక్షించి, జిల్లా కలెక్టరు దిశానిర్దేశం చేశారు.



## మాదేపల్లిలో..
# బోగస్ ఇళ్ల పట్టాలు

### వెలుగులోకి సంచలన నిజాలు

- తహసీల్దార్ విచారణలో 21 బోగస్ పట్టాల గుర్తింపు.. ఇంకా పెరిగే అవకాశం
- ఆంధ్రప్రభ వరుస కథనాలతో కదిలిన అధికారులు
- లబ్ధిదారుల వద్దకు వెళ్లి విచారణ
- 'మోసపోయాం' అంటూ పట్టాలతో తహసీల్దార్ కార్యాలయానికి క్యూ కడుతున్న బాధితులు
- మాన్యువల్ పట్టాలు చెల్లవు..
- ఆన్‌లైన్‌లో జాయింట్ కలెక్టర్ ఆమోదించిన బుక్‌లెట్ మాత్రమే చెల్లుబాటు
- తహసీల్దార్ విజయరాజు

వివరాలు 4లో...

మాదేపల్లి కాలనీలో బోగస్ ఇళ్ల పట్టాల వ్యవహారంపై గత వారం రోజులుగా ఆంధ్రప్రభ ప్రచురించిన వరుస కథనాల నేపథ్యంలో అధికారులు ఎట్టకేలకు స్పందించారు. చాటపర్రు తహసీల్దార్ విజయరాజు ఆధ్వర్యంలో చేపట్టిన విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఇప్పటివరకు 21 బోగస్ ఇళ్ల పట్టాలను గుర్తించినట్లు అధికారులు వెల్లడించగా, ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశముందని తెలిపారు. ఆంధ్రప్రభ కథనాల అనంతరం అధికారులు జనారణ్యంలోకి వెళ్లి బోగస్ పట్టాలు పొందిన వారిని గుర్తిస్తూ విచారణ చేపట్టారు. విచారణ కొనసాగుతున్న కొద్దీ అప్పటి ఇన్‌ఛార్జ్ తహసీల్దార్ నాగమణి అందించినట్లు చెప్పబడుతున్న పలువురు పట్టాలు అధికారికంగా చెల్లుబాటు కావని తేలడంతో, లబ్ధిదారులు పెద్ద ఎత్తున తమ వద్ద ఉన్న పట్టాలతో చాటపర్రు తహసీల్దార్ కార్యాలయానికి తరలివస్తున్నారు. తాము దళారులను నమ్మి మోసపోయామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..

(ఏలూరు నిఘావిభాగం, ఆంధ్రప్రభ)




# సాగుకు సిద్ధం

- ఖరీఫ్‌కు పొంచిఉన్న ఎల్‌నినో ఎఫెక్ట్
- ఆశ, నిరాశల మధ్య జిల్లా రైతాంగం!
- లక్ష్యాలు ఘనం.. సాగు ప్రశ్నార్థకం!
- ఏలూరు జిల్లాలో ఎదురీత వ్యవసాయం
- ఆందోళనలో రైతులు.. తప్పని వ్యవసాయం

**(ఆంధ్రప్రభ, ఏలురు ప్రతినిధి) :** ప్రకృతి వైపరీత్యాలు ఒకవైపు.. పెట్టుబడుల భారం మరోవైపు.. ప్రతి ఏటా వ్యవసాయ జూదంలో నష్టపోతున్నా, ఈ ఏడాదైనా బాగుంటుందేమో అన్న ఆశతో జిల్లా అన్నదాతలు మళ్లీ పొలం బాట పడుతున్నారు. వ్యవసాయం తప్పని రైతులు ఒక్కింత ఆందోళనతోనే సాగుకు సిద్ధమవుతున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమవడంతో ఏలురు జిల్లాలోని నూజివీడు, పోలవరం, చింతలపూడి. ప్రాంతాలల్లో వర్షాభావ వ్యవసాయంతో పంటసాగు చేస్తుంటారు. వ్యవసాయ శాఖ జిల్లా వ్యప్తంగా 2,18,000 హెక్టార్ల భారీ సాగు లక్ష్యంతో ప్రణాళికలు సిద్ధం చేసినప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. ముఖ్యంగా ఎల్‌నినో ముప్పు పొంచి ఉందన్న..

మిగతా 4లో..



# సూపర్ సిక్స్ పథకాలను అటకెక్కించిన చంద్రబాబు

• తణుకు వైసీపీ ర్యాలీలో మాజీమంత్రి కారుమూరి ధ్వజం

12



